# మేరేజస్పార్ మేడిన్ హెవెన్

రచన : గోగుల జగన్నాథరావు (శ్రీపద్మ)

అది ఒక అందమయిన సాయంకాలం. పడమటి కొండ కనుమలువల్లోనుంచి, అందమయిన, పచ్చని ప్రకృతి సౌందర్యాన్ని ఆనందగా తిలకిస్తున్నాడు దినకరుడు. కొద్ది సేపట్లో తన రోజును చాలించపోతున్నాడుకూడా! ఆ అందమయిన రంగురంగుల కాంతిపడి, పచ్చని ప్రకృతంతా; మరింత, ద్విగిణీకృత మౌతోంది.

పచ్చని పొలాలమధ్య; బంజరు నేలపై కూర్చుని లోకాభి రామాయణం మాట్లాడుకో సాగారు, మధు, విజయ్.

చల్లని పిల్లగాలులు రివురివ్వున వీస్తున్నాయ్. ఆ గాలికి, పచ్చని పిల్లపైరులు మామూల్లా తలలు ఆడిస్తున్నయ్ మనుషుల కన్నా ప్రకృతే నయం. తన శక్తిమేరకు, ప్రకృతి నంతా పరచి; సుందర ప్రదేశాలుగా మార్చి! అందాన్ని చూపి! ఆనందాన్నిచ్చి; తరింపజేసే ప్రకృతిలో లేదు స్వార్థం! మరి మనుషుల కెందుకంత స్వార్థపరుత్వం?

"విజయ్! మీ వూరి వాతావరణం నన్ను బాగా ఆకట్టుకుంది. ఈ పచ్చని ప్రకృతిని చూస్తుంటే, నా కెంతో ఆనందంగానూ, ఆహ్లాదంగానూ వుంది. మొదట మీ వూరు ట్రాన్స్ఫర్ అని వినగానే; నీరు గారిపోయిన నాకు, మీ వూరి వాతావరణం, నా అమూల్యమయిన అతి ప్రగాఢ స్నేహం; నన్ను ఆనందితుణ్ణి చేసినయ్" ఎంతో ఆనందంగా అన్నాడు మధు.

"ఏదో పల్లెటూరి వాతావరణం! అయినా మావూరు చూడ్డానికి పెద్దదీ అయినా, పల్లెకాదు! పట్టణం కాదు, మద్య రకంగా తగలడింది. అయినా వూరిపెద్దలటువంటి వాళ్ళుక! ప్రతి ఒక్కడూ వ్యక్తిగతపు ఆలోచనతో సతమత మవుతారే తప్ప; వూరును డెవలప్ చేద్దామనే ధ్యాస ఒక్కడికైనా వుండదు. అందుకే మా వూరు నానాటికీ దిగ జారిపోవటానికి కారణం!' దృఢంగా పలికాడు విజయ్.

"ఎలా గోలా! మీ వూరు నాకు నచ్చింది, అంతే."

"నచ్చటానికి యిక్కడ ఏమున్నాయి గనుక. ఒక ఫార్యాపాడా? ఏముంది? పోతే ఈ ప్రకృతి. లేక పోతే మావూరు నిండా కనబడేవి ఎక్కడగా గాడిదలు" అని నవ్వాడు విజయ్.

"బలే జోక్ చేస్తావే" నవ్వేసాడు మధుకూడా!

"అలాగే పద!" మధు లేచినించున్నాడు.

★ ★ ★

కాలభానుడు తన విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చ కానేందుకు, ఒళ్ళు విరిచి ఊళ్ళో పడ్డాడు.

మధు ఒళ్ళు విరిచి లేచి మంచంమీద కూర్చున్నాడు. నిన్న ఆదివారం విజయ్తో ఆనందంగానే గడచి పోయింది తనకు.

టైము చూసుకున్నాడు. అదికూడా తన ధర్మాన్ని తను నెరవేరుస్తున్నట్లు ఏడు గంటలు చూపుతోంది.

లేచి కాల కృత్యాలు తీర్చుకని, ఆఫీసుకు పోయేందుకు సిద్ధమయి, గది బయటకు వచ్చి తాళం వేసి, వీధి వేపు తిరిగాడు.

అదే టైములో ఎవరో ఒక అమ్మాయి చంకన నీళ్ళ బిందె పట్టుకొని, వయ్యారి నడక నడస్తూ వెళ్ళిపోతోంది. మధు ఆమెను ప్రతి రోజూ చూస్తూనే వున్నాడు వెనుక నుంచి. ఎందుకో ఆ వయ్యారి నడక తనని ఆకట్టుకుంది. మధు మనసు ఆమె సుందర రూపం చూడ్డంకోసం తహతహలాడింది

తన మన సెందుకో తీవ్రంగా స్పందిస్తోంది. ఎందుకో ఆమె నలా చూసినప్పట్నుంచీ పిచ్చి వైరాగ్యం పట్టుకుంది మధుకు. ఆడవాళ్ళంటే అల్లంత దూరం పారిపోయే తనకు ఈమె ఎలా ఆకట్టుకుంది? ఆమె నడకలోనే వుందా మహిమ? ఆ వయ్యారంలోనే వుందా మాధుర్యం?

ఆలోచిస్తూ అలా చాలా సేపు అక్కడే నిలబడి పోయాడు మధు. టైముకూడా తెలియలేదు. ఎలాగో తేరుకుని నడక సాగించాడు. దారిలో విజయ్ కూడా కలిసాడు. ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ ఆఫీసులో అడుగుపెట్టారు.

ఆ సాయంత్రం ఆఫీసు అవగానే అలా, కాసేపు తిరిగి ఇంటి మొఖం పట్టారు విజయ్, మధు,

"మధు! అప్పుడే నీ రూంకి పోయి ఏమిటి చేస్తావ్? మా యిల్లు చూద్దువుగాని రా; మా అన్నయ్యల్ని పరిచయం చేస్తాను"

"తరువాత ఎప్పుడయినా వస్తాలే విజయ్! ఏది' నేను మీ వూరు వచ్చి పట్టుమని పది రోజులు కూడా కాలేదు. మీ ఇంటికి వచ్చేందుకు ఇంకా బోలెడు టయిముంది. ఎప్పుడో ఆదివారం చూసుకొని వెడదాం లే"

"సరే! నీ యిష్టం. మరినేవస్తాను. మా యిల్లుకూడా ఈవీధి చివర్లోనే. ఎప్పుడయినా అవసరం నీకు కలిగితే వీధిచివర్న వున్న చిన్న డాబాయిల్లేమాది."

"అలాగేలే"

విజయ్ వెళ్ళిపోయాడు. మధు గదితాళంతీసి లోపలకు అడుగుపెట్టాడు. తన కళ్ళకెదురుగా ఇన్‌లాండ్ కవరు కనబడింది. అప్రయత్నంగా దాన్ని అందుకున్నాడు. 'ఇంటి దగ్గరనుంచై వుటుంది?' అనుకుని కవరు చించి చదవసాగాడు. అన్నీ మామూలే 'నీవు అక్కడ అతి జాగ్రత్తగా వుండవలెను. ఆరోగ్యాన్ని బాగాచూసుకో. వీలు వెంబడినిపట్టి ఓ సారి రమ్మనమని వ్రాయమంది మీ అమ్మ. వెంటనే జాబు వ్రాయగలవు. అని, మధు నాన్నగారు రాసారు. కవర్ని మడచి జేబులో పెట్టుకున్నాడు మధు.

ఆ మారుచటి రోజు కొంచెం వేగంగా లేచాడు మధు. తనకు ప్రతిరోజూ వెనుకనుంచి దర్శనమిచ్చే, వయ్యారి వగలమారి వదనాన్ని తిలకించటానికి.

పనిమనిషి వచ్చి గదివూడ్చి, నీళ్ళుపెట్టి వెళ్ళిపోయింది. లేచి ముఖం కడుక్కొని స్నానంచేసి, డ్రెస్ చేసుకున్నాడు మధు.

అద్దంలో తన గాంభీరవర్ధనాన్ని చూచుకుని మురిసి పోయాడు తనకు తానే. ఇంతలో-

ఆ అమ్మాయి రానే వచ్చింది. ఆసుందర రూపాన్ని చూసి, మధు హృదయం తీవ్రంగా స్పందన మొదలు పెట్టింది మధు కళ్ళకి ఆమె ఒక, అప్సరసలా! బంగారు బొమ్మలా! ఆ ముఖానికి తగ్గ పెర్సనాలిటితో పాలరాతి బొమ్మలా నిండుగా కనబడింది.

ఆ అమ్మాయి ఎవరో తెలుసుకోవాలని మధుకువున్నా ఎవర్ని అడుగుతాడు? ఏమని అడుగుతాడు. అందునా ఆ వూరు తనకు క్రొత్త! పోనీ ఆమేనే అడిగితే కొంప మునిగి పోయేదేముంది? మెరుపులా వచ్చింది అయిడియా మధుకు కాని తమాయించుకున్నాడు. ఒక వేళ అడిగితే ఆమె ఏమనుకుంటుంది? ఏది ఏమయినా ఆమెతో ఎలాగోలా మాట్లాడాలన్న వూహప్రబలింది మధులో. అయినా ఆ రోజుకుమాత్రం ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

యథావిధంగా ఆ మరుచటిరోజు ఆమెరాకకై నిరీక్షించాడు మధు. ఆ రోజు శనివారం కావటం వలన ఆమె తలంటుకుని, జడవదులుగా వేసుకుంది. చిరుగాలికి ఆమె ముంగురులు చెదరిముఖంపైపడి, ఆమెలో క్రొత్త అందాన్ని తెచ్చిపెడుతున్నయ్. ఆమెను చుడగానే ఎలా మాట్లాడాలో, ఏది మాట్లాడాలో అవగతంకాలేదు మధుకు. ఆరోజుమరింత అందాన్ని చుసి తన్మయత్వంలో పడి, రంగుల లోకాల్లోకి పారిపోయాడు వెంటనే. ఆ వూహ లోకాల్లోనుండి తేరుకునేసరికి ఆమె తిరిగి నీళ్ళుపట్టుకుని వెళ్ళిపోతోంది. వీధిలో ఎవరు ఎక్కువగా లేరు. తనని గమనించలేదనే నిర్ధారణకువచ్చి, గుండె చిక్కబట్టుకుని "టైమెంతవుందంటారు?" ఆ సమయానికి అదే తన నోటంటవచ్చింది వెంటనే అనేసాడు. ఆమె చురుగ్గా చుసింది మధు వేపు.

"నావాచీ ఆగిపోయిదండీ" అన్నాడు మళ్ళి మధు.

( మిగతా వచ్చేసంచికలో )